క్లుప్తంగా

నేడు బీజేపీ సమావేశం

ఇబ్రహీంపట్నం రూరల్: 'ప్రజాగోస–బీజేపీ భరోసా యాత్ర' లో భాగంగా శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని కప్పపహాడ్ గ్రామంలో శక్తి కేంద్ర స్థాయి కార్నర్ సమావేశం నిర్వహించనున్నామని ఆ పార్టీ నేత యాదగిరి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9:30 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుందన్నారు. బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాల్సిందిగా కోరారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్: బీజేపీ మండలఅధ్యక్షుడు విష్ణుగౌడ్ అధ్యక్షతన శుక్రవారం బీజేపీ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సురేష్‌గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని వీపీఎం కన్వెన్షన్ హాల్‌లో సాయంత్రం 4గంటలకు జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు హాజరు కానున్నారని తెలిపారు. మండల కార్యవర్గం, స్థానిక బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

రేపు భూ న్యాయ శిబిరం

యాచారం: యాచారం మండల కేంద్రంలో శనివారం లీఫ్స్ గ్రామీణ న్యాయ పీఠం ఆధ్వర్యంలో భూన్యాయ శిబిరం ఉంటుందని నిర్వాహకుడు కరుణాకర్‌దేశాయి కేతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సోషల్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించే ఈ భూ న్యాయ శిబిరానికి ప్రముఖ భూచట్టాల న్యాయ నిపుణులు, సీనియర్ రెవెన్యూ అధికారులు, తెలంగాణ తహసీల్దార్ల సంఘం నేతలు హాజరువుతారని తెలిపారు. యాచారం మండల పరిధిలోని భూ సమస్యలు ఉన్న రైతులు వచ్చి ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. న్యాయ సలహాలు పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

292 మందికి కంటి పరీక్షలు

తలకొండపల్లి: మండల పరధిలోని లింగరావుపల్లి, వెల్జాల్‌లో గురువారం నిర్వహించిన కంటివెలుగు వైద్య శిబిరంలో 292 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు సైదమ్మ, కల్పన, శ్వేత, రామకృష్ణ, మల్లికార్జున్, హెచ్‌ఏ మల్లయ్య, రామచంద్రయ్య, రవికుమార్, మాధవి, స్వాతి, నాగమల్లీశ్వరి ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డతండాలో..

ఆమనగల్లు: ఆమనగల్లు మండలంలో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. మేడిగడ్డ తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో కంటివెలుగులో భాగంగా గురువారం 96మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంబర్‌సింగ్, డాక్టర్లు పరిక్షిత్‌నరేందర్, మంజులాదేవి, సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన చైర్‌పర్సన్



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న స్రవంతి

ఇబ్రహీంపట్నం: జిల్లా నూతన కలెక్టర్ హరీష్‌ను తెలంగాణ ఛాంబర్ చైర్‌పర్సన్స్ రాష్ట్ర కార్యదర్శి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి గురువారం కలెక్టరేట్‌లో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని రావిచేడ్ గ్రామానికి చెందిన లలిత అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని గురువారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పరామర్శించారు. ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్ సహకారంతో బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, రాంచంద్రయ్యగౌడ్,రమేశ్, రాజు, కృష్ణయాదవ్, రమేశ్, జలంధర్, యాదగిరి, సురేశ్‌గౌడ్, ఆంజనేయులు, శేఖర్, తిరుపతి, రమేశ్ తదితరులు ఉన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

ఇబ్రహీంపట్నం: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఈనెల 13న తలపెట్టిన జాతీయ రహదారుల దిగ్బంధానికి సంబంధించి వాల్‌పోస్టర్‌ను గురువారం ఇబ్రహీంపట్నంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొన్నారు.

బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడిగా జంగయ్య

మంచాల: మండల పరిధిలోని ఆగాపల్లి గ్రామ బీజేపీ అధ్యక్షుడిగా జంగయ్య ఎన్నికయ్యారు. శక్తికేంద్రం ఇన్‌చార్జి యాటరమేష్ గురువారం ఈమేరకు జంగయ్యకు నియామక పత్రం అందజేశారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు నాగరాజు, సరేష్, నర్సింహ, ఐలయ్య, శ్రీనివాస్, జగన్, యాదయ్య, ప్రేమకుమార్ పాల్గొన్నారు.

ఫార్మాసిటీని రద్దుచేస్తాం

- మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- ఫార్మా చాటున రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపణ
- నల్లవెల్లి, మాల్, చింతపట్లలో హాత్ సే హాత్ జోడో యాత్ర



మాల్‌లో పాదయాత్ర చేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు

యాచారం: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఫార్మాసిటీని రద్దు చేయిస్తానని, భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తామని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.'హాత్ సే హాత్ జోడో' యాత్రలో భాగంగా గురువారం యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి, మాల్, చింతపట్ల తదితర గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించారు. ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి మాట్లాడుతూ... ఫార్మాసిటీ పేరుతో బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాయని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల మున్సిపాలిటిలోని పలు గ్రామాల్లో చేసిన హెచ్ఎండీఏ వెంచర్లల్లో రూ.5 వేల కోట్ల స్కాం జరిగిందని ఆరోపించారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పూర్తి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి స్కాం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యవసాయ పంట రుణాలకు రూ.2 లక్షల వరకు మాఫీ చేస్తామని అన్నారు. గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఉంటే రూ.5 లక్షలు, స్థలాలు లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వమే స్థలాలు కొనుగోలు చేసి ఇంటి నిర్మాణాలు చేపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికే అతని కుమారుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ప్రగతి నివేదన పాదయాత్ర చేపట్టారని విమర్శించారు.

పార్టీకోసం పనిచేస్తే గుర్తింపు

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషిచేసే వారికి భవిష్యత్‌లో తగిన గుర్తింపు ఉంటుందని మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. కిషన్‌పల్లి గ్రామంలోని నల్లవెల్లి ఎంపీటీసీ లక్ష్మీపతిగౌడ్ వ్యవసాయ క్షేత్రంలో పార్టీ శ్రేణులతో ఆయన సమావేశమయ్యారు. త్వరలో పార్టీలో భారీ ప్రక్షాళన చేస్తానని అన్నారు. పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఇస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, యాచారం మండల మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, యాచారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి,ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ, మాల్, తాడిపర్తి గ్రామాల సర్పంచ్‌లు కవిత, దూస రమేష్, నల్లవెల్లి, మంతన్‌గౌరెల్లి ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీపతిగౌడ్, కొర్ర జ్యోతినాయక్, నాయకులురామకృష్ణ, మోటె శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

మంచాల: కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం రాత్రి ఆరుట్ల గ్రామంలో నిర్వహించిన హాత్‌సేహాత్ జోడో అభియాన్ యాత్రలో ఆయన పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కూడా పాల్గొని బహుమతులు అందజేశారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, మండల వర్కింగ్ ప్రసిడెంట్ రాజు, ఎంపీటీసీ సభ్యుల ఫోరం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు జయానందం, పీఏసీయస్ డైరెక్టర్ హన్మంత్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు వాజీద్ నాయకులు బుగ్గరాములు, ప్రేమాకర్‌రెడ్డి, చేతల సంజీవ, లింగంగౌడ్, సురేష్, భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు అభినందనీయం

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కడ్తాల్: ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు మేలు కలుగుతుందని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలో గ్రేస్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గూడూరు భాస్కర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం ఎంపీపీ ప్రారంభించారు. ప్రజలు తమ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో గ్రేస్ హస్పిటల్ వైద్యులు జాన్సన్, ఆదిలక్ష్మి, రాహుల్, హనుమంత్‌రావు, తస్లీమా బేగం ఆధ్వర్యంలో.. 252 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు.. భాస్కర్‌రెడ్డి, కమల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, జహంగీర్‌అలీ, శ్రీకాంత్‌రెడ్డి, చందోజీ, దయాకర్‌రెడ్డి, నర్సింహ ఉన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పరమేశ్



కేక్ కట్ చేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పీఆర్‌టీయూ పనిచేస్తుందని ఆ సంఘం ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు వర్కాల పరమేశ్ స్పష్టం చేశారు. పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఆదిబట్ల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పరమేశ్ మాట్లాడుతూ.. 1971వ సంవత్సరంలో ఏర్పడిన పీఆర్‌టీయూ సంఘం అంచెలంచెలుగా ఎదుగుతుందన్నారు. ఉపాధ్యాయ సమస్యలతో పాటు విద్యారంగంలో వస్తున్న సవాళ్లను సమూలంగా ఎదుర్కొని సత్తా చాటుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, అశోక్, ఆంజనేయులు, బబ్లీ, ఇందిర, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: పీఆర్టీయూ టీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఇబ్రహీంపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఆసంఘం మండల అధ్యక్షుడు పరమేశ్ సంఘం జెండాను ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం పీఆర్టీయూ అన్నారు. ఆ సంఘం నాయకులు రాజు, రాములు, చంద్రశేఖర్, శేఖర్, రవిరాజా, నరసింహారావు, జామీర్, జావేద్‌లు పాల్గొన్నారు.

పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తాం

బీఆర్ఎస్ యువనేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి



మగ్గం నేస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

మంచాల: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేస్తుందని ఆపార్టీ యువనేత ప్రశాంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మంచాల మండలంలోని తిప్పాయిగూడ, చిత్తాపూర్, తాళ్లపల్లిగూడ గ్రామాల్లో ప్రగతి నివేదన పాదయాత్ర కొనసాగింది. ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే కిషన్ రెడ్డి పట్టుదలతో నేడు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. భవిష్యత్‌లో నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువకులకు క్రీడా వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి బహదూర్, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, ఎంపీపీ నర్మద, సర్పంచ్‌లు నాగరాజ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు సుకన్య, అనిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీపాషా, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రాజు, మండల అధ్యక్షుడు భద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో సర్కార్ విఫలం

జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి



సమావేశంలో మాట్లాడుతున్న ఆచారి

ఆమనగల్లు: రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తున్న కేసీఆర్ సర్కార్‌కు పతనం తప్పదని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు, బీజేపీ సీనియర్ నాయకుడు ఆచారి తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ సర్కార్ ప్రజాస్వామ్య విలువలు కాలరాస్తూ దోపిడి, నియంత పాలన సాగిస్తుందని ఆరోపించారు. కేసీఆర్ సర్కార్‌ను సాగనంపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన చెప్పారు. హామీలను అమలులో సర్కార్ విఫలమైందని అన్నారు. రాష్ట్రంలోని అన్ని శక్తి కేంద్రాల్లో ఈనెల 10 నుంచి 25 వరకు బీజేపీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. కల్వకుర్తి నియోజక వర్గంలోని 95 శక్తి కేంద్రాల్లో కార్నర్ మీటింగ్‌లు నిర్వహిస్తున్నామని అన్నారు. తొలి సమావేశాన్ని ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్నర్ మీటింగ్‌లలో బీజేపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆచారి కోరారు. సమావేశంలో బీజేపీ కన్వీనర్ శేఖర్‌రెడ్డి, కోకన్వీనర్ నర్సింహ, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మండల బీజేపీ అధ్యక్షుడు లక్ష్మణ్ రావ్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్, మండల బీసీ మోర్చా అధ్యక్షుడు వరికుప్పల శ్రీను, నాయకులు ఉప్పల నర్సింహ, శ్రీను, శివ, లక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ దంపతులకు సన్మానం



సర్పంచ్ హంసమ్మ దంపతులను సన్మానిస్తున్న వైద్య సిబ్బంది

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ సర్పంచ్ సామల హంసమ్మ యాదిరెడ్డి ఆధ్వర్యంలో గత నెల 31నుంచి ఫిబ్రవరి 9వ తేది వరకు నిర్వహించిన కంటివెలుగు శిబిరం విజయవతంగా ముగిసింది. శిబిరంలో 1210 మందికి పూర్తిస్థాయిలో కంటి పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో కంటి వెలుగు విజయవంతం కోసం సొంత డబ్బు వెచ్చించి వైద్య బృందానికి చేదోడు వాదోడుగా నిలిచిన సర్పంచ్‌ను గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎల్మినేడు పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ ఏ.నాగయ్య, కంటి వెలుగు అధికారి డాక్టర్ ఎస్.భాగ్యలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వీహెచ్ టైటస్, సూపర్‌వైజర్ ఉమాదేవి, అజయ్‌కుమార్, సిబ్బంది ఫరీదాబేగం, అమృత, కొండల్ రెడ్డి, మమత, రమేస్ తదితరులు పాల్గొన్నారు .

రాజకీయాలకతీతంగా సేవా కార్యక్రమాలు

ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



రాఘవేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

తలకొండపల్లి: రాజకీయాలకతీతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. విద్య, ఉపాధే లక్ష్యంగా ఐక్యతా ఫౌండేషన్‌ను నెలకొల్పామన్నారు. మండల పరిధిలోని పడమటితండా పంచాయతీ తాళ్లగుట్టతండాలో గురువారం ఆయన పర్యటించారు. గిరిజనులతో మాట్లాడి వారి ఆర్థిక స్థితిగతులను తెలుసుకున్నారు. తండాభివృద్ధికి సహకరిస్తానని భరోసా పలికారు. ఈ సందర్భంగా గిరిజనులు రాఘవేదంర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బుజ్జి, అనురాధ, నరేందర్‌గౌడ్, ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్ యాదవ్, కృష్ణనాయక్, పూల్యానాయక్, రాము, రతన్, కన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలకు 9మంది హాజరు

తలకొండపల్లి: మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాయంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ (2022–23) కింద రుణాల కోసం గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలు ప్రశాంతంగా ముగిశాయి. ఎంపీపీ నిర్మల, ఎంపీడీఓ శ్రీకాంత్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ విజయ్, ఏపీజీవీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ యాదయ్య సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్పొరేషన్ ద్వారా 6యూనిట్ల రుణాల మంజూర్ కోసం 15మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 9 మంది మాత్రమే హాజరయ్యారు. దరఖాస్తుదారుడి వయస్సు, అనుభవం, స్థానికత తదితర ధృవపత్రాలను పరిశీలించారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ రఘు, కోఆప్షన్ ఇమ్రాన్, జూనియర్ అసిస్టెంట్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

పోర్లగడ్డ తండా రోడ్డు పరిశీలన



రోడ్డును పరిశీలిస్తున్న ఆర్టీసీ అధికారులు

మంచాల: బండలేమూర్–పోర్లగడ్డ తండా రోడ్డును ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో అధికారి సౌజన్య గురువారం పరిశీలించారు. రెండు రోజుల క్రితం బండలేమూర్ గ్రామస్తులు బండలేమూర్ నుంచి నారాయణపురం వరకు ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను నడిపించాలని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. దీంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు బండలేమూర్–నారాయణపురం వెళ్లే పోర్లగడ్డ తండా రోడ్డును పరిశీలించారు. నివేదిక ఉన్నతాధికారులకు పంపించి త్వరలోనే బస్సు నడిపించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారి సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ, నాయకులు వెంకటేష్, శ్రీనివాస్, జంగయ్య, కిషన్, దర్శన్, శంకర్, రమేష్, రంగయ్య, అరవింద్ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

మాడ్గుల: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని ఆర్కపల్లి గ్రామానికి చెందిన అలివేలుకు సీఎంఆర్ఎఫ్ పథకం కింద మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని గురువారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి, కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సురిగి నారాయణగౌడ్ పాల్గొన్నారు.

12 నుంచి బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్‌లోని శ్రీ వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈ నెల 12న ప్రారంభమై 16 వరకు కొనసాగుతాయని ఆలయ అర్చకులు శ్రీనివాసామూర్తి గురువారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మార్చురీ గదుల ప్రారంభం



మార్చురీ గదుల ప్రారంభోత్సవంలో వైద్యసిబ్బంది

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రి వెనకాల నూతనంగా నిర్మించిన మార్చురీ (పోస్టుమార్టం) గదులను గురువారం ప్రారంభించారు. డీసీహెచ్ఎస్ డా.వరదచారి, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డా.శ్రీనివాస్‌లు, ఆస్పత్రి వైద్యసిబ్బంది ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తండా అభివృద్ధికి నిధుల ప్రొసీడింగ్ అందజేత

తలకొండపల్లి: గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి మండలాభివృద్ధికి కృషి చేస్తానని జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. మండలంలోని కోరింతకుంటతండా అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ స్థానిక నాయకులు జెడ్పీటీసీని గురువారం హైదరాబాద్‌లో కలిశారు. స్పందించిన జెడ్పీటీసీ తండాలో సీసీ రోడ్లు వేయడం కోసం జెడ్పీటీసీ నిధుల నుంచి రూ.5 లక్షల ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వర్, ఉప సర్పంచ్ రవీందర్, బాలు, సక్రు పాల్గొన్నారు.

వైభవంగా ప్రతిష్ఠాపన ఉత్సవాలు



రామలింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో భక్తులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన శివాలయంలో గురువారం శ్రీ రామలింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. గత మూడు రోజులుగా ఆలయంలో ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడోరోజు ఆలయంలో శ్రీ గణపతి, భవానీ, రామలింగేశ్వరస్వామి, నందీశ్వరుడు, ధ్వజస్థంబ ప్రతిష్ట కార్యక్రమాలను మహారాష్ట్ర షోలాపూర్‌కు చెందిన మణికంఠ శివాచార్య మహాస్వామి నేతృత్వంలో స్థానిక పూజారులు మల్లికార్జునస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ నిర్మాణ దాత రేగట్టి శ్రీనివాసులు, శ్రీలత దంపతులను ఘనంగా సత్కరించారు. మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, నర్సింహ, స్థానికులు కండెసాయి, నాగిళ్ల శ్రీను, అశోక్, చంద్రయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న గంప వెంకటేశ్ గుప్తా

మాడ్గుల: మండలంలోని కొల్కులపల్లిలో నూతనంగా పునఃనిర్మాణం చేపట్టిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి గురువారం డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్ గుప్తా రూ.2.51 లక్షల విరాళం అందజేశారు. ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజున జరిగిన పూజకార్యక్రమాలకు గంప వెంకటేశ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయనిర్వాహకులకు ఆయన విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనురాధ కిషన్‌రెడ్డి, నర్సిరెడ్డి, ధర్మారెడ్డి, అర్జం చంద్రయ్య, రవి, రాములు, శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు.

టర్కీ భూకంప మృతులకు శ్రద్ధాంజలి



శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

హయత్‌నగర్: ఇటీవల టర్కీలో వచ్చిన భూకంపం సంఘటనలో మృతిచెందినవారి ఆత్మకు శాంతి కలగాలని చిరంజీవి యువత వర్కింగ్ ప్రసిడెంట్ మోదెపు సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాఠశాల విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వసంతకుమారి, ఉపాధ్యాయులు అమృత, అనిత, నర్సింహారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.